ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాలలో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA
APTEL/2024/89102


# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 55 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి బుధవారం 25 మార్చి 2026 పేజీలు : 04 వెల : 02


## నవమికి ముందే రాములోరికి గిరి ప్రదక్షిణ సుమమాల

- రామతీర్థంలో నాటి వేదన బాధ.. నేడు అభివృద్ధి జాడతో తీరింది
- రూ.3.40 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మాణం
- ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రూ.40 కోట్లతో 22 ప్రధాన ఆలయాలకు రోడ్డు వసతి కల్పించాం
- శ్రీకాళహస్తి గిరి ప్రదక్షిణ మార్గాన్ని అందుబాటులోకి తీసుకొచ్చాం
- కోటప్పకొండ గిరిప్రదక్షిణ మార్గంలో రోడ్డు మంజూరు చేశాం



# దేశంలో కొత్తగా 100 ఎయిర్‌పోర్టులు, 200 హెలిప్యాడ్స్

- ఉడాన్ 2.0కు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం..
- రూ. 28,840 కోట్ల మొత్తం వ్యయంతో ఉడాన్ పథకాన్ని అప్‌డేట్
- ఉడాన్ 2.0 పథకాన్ని 2026-27 నుంచి 2035-36 వరకు అమలు
- రాబోయే 8 ఏళ్లలో రూ. 12,159 కోట్ల మూలధన వ్యయంతో, ప్రస్తుతం సేవలు అందని ఎయిర్‌స్ట్రిప్‌లను ఆధునీకరణ
- 100 విమానాశ్రయాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం
- ఈ ప్రణాళిక ద్వారా ముఖ్యంగా కొండ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలకు కూడా పెంచనున్న కనెక్టివిటీ
- కొత్తగా 200 ఆధునిక హెలిప్యాడ్స్‌ను అభివృద్ధి
- ఆధునిక హెలిప్యాడ్స్ కోసం ఒక్కోక్కటికి రూ.15 కోట్లు వ్యయం
- కఠినమైన ప్రాంతాల్లో అత్యవసర సేవలు, ఆరోగ్య సంరక్షణ అందించే లక్ష్యంతో 8 ఏళ్లలో రూ. 3661 కోట్లు కేటాయింపు



రాబోయే పదేళ్లలో విమానయానాన్ని ప్రజలకు మరింత చేరువ చేసే చర్యల్లో భాగంగా కేంద్ర మంత్రి వర్గం ప్రతిష్టాత్మక ప్రణాళికలకు ఓకే చెప్పింది. బుధవారం రూ. 28,840 కోట్ల మొత్తం వ్యయంతో ఉడాన్ పథకాన్ని అప్‌డేట్ చేసింది. సవరించిన ఉడాన్ 2.0 పథకాన్ని 2026-27 నుంచి 2035-36 వరకు అమలు చేయనున్నారు. రాబోయే 8 ఏళ్లలో రూ. 12,159 కోట్ల మూలధన వ్యయంతో, ప్రస్తుతం సేవలు అందని ఎయిర్‌స్ట్రిప్‌లను ఆధునీకరించడం ద్వారా 100 విమానాశ్రయాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రణాళిక ద్వారా ముఖ్యంగా కొండ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలకు కూడా కనెక్టివిటీని పెంచనున్నారు. ఇందులో భాగంగా కొత్తగా 200 ఆధునిక హెలిప్యాడ్స్‌ను అభివృద్ధి చేయనున్నారు. దీని కోసం ఒక్కోక్కటికి రూ.15 కోట్లు వ్యయం చేయనున్నారు. కఠినమైన ప్రాంతాల్లో అత్యవసర సేవలు, ఆరోగ్య సంరక్షణ అందించే లక్ష్యంతో 8 ఏళ్లలో రూ. 3661 కోట్లు కేటాయించారు. సుదూర ప్రాంతాల్లో కార్యకలాపాలకు అవసరమైన చిన్న విమానాల కొరతను తీర్చడానికి స్వదేశీ విమానాల కొనుగోలుకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

## ట్రంప్ 'వార్' వార్నింగ్

- ♦ క్యూబాపై యుద్ధ మేఘాలు!
- ♦ అమెరికా తదుపరి టార్గెట్ క్యూబా
- ♦ అమెరికా, క్యూబా దేశాల మధ్య ఉద్రిక్తతలు
- ♦ పతాక స్థాయికి చేరుకున్న అమెరికా, క్యూబా దేశాల మధ్య ప్రకంపనలు
- ♦ వెనిజులా, ఇరాన్‌లపై సైనిక చర్యల తర్వాత క్యూబా పై అమెరికా ద్రుష్టి
- ♦ రక్షణ సన్నాహాలను ముమ్మరం చేసిన క్యూబా
- ♦ క్యూబా ముందు రెండు ఆప్షన్లు ఉంచిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

అమెరికా దాడిని తిప్పికొట్టడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చిన క్యూబా అధ్యక్షుడు మిగెల్ డియాజ్-కానెల్ అమెరికా, క్యూబా దేశాల మధ్య ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరుకున్నాయి. వెనిజులా, ఇరాన్‌లపై సైనిక చర్యల తర్వాత ఇప్పుడు అమెరికా దృష్టి క్యూబాపై పడిందన్న వార్తలు ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇస్తున్న హెచ్చరికల నేపథ్యంలో, క్యూబా తన రక్షణ సన్నాహాలను ముమ్మరం చేసింది.



# పెట్రోల్ పరేషాన్

- ✶ రాష్ట్రమంతటా బంక్‌ల వద్ద నో స్టాక్ బోర్డుల దర్శనం
- ✶ గ్యాస్ సిలిండర్ల ఏజెన్సీల వద్ద ఇదే పరిస్థితి
- ✶ వాహనాదారుల పోటెత్తడంతో నిల్వలు ఖాళీ
- ✶ బారులుతీరిన జనంతో జాతర
- ✶ బైక్‌కు రూ.200, కారుకు రూ.వెయ్యి
- ✶ సీఎన్‌జీ గ్యాస్ కోసం 3 కిలోమీటర్ల మేర రద్దీ
- ✶ కొంతమంది బాటిల్స్, డబ్బాల్లో నింపి పెట్టుకుంటున్న వైనం
- ✶ హైదరాబాద్ సహా జిల్లాల్లో పలు చోట్ల మూతపడిన బంకులు
- ✶ సీఎన్‌జీ గ్యాస్ కోసం బారులు
- ✶ మూడింతలు పెరిగిన పెట్రోల్, డీజిల్ డిమాండ్
- ✶ ఇంధన కొరత లేదు : తెలంగాణ పెట్రోలియం అసోసియేషన్




రాష్ట్రమంతటా ఎక్కడ చూసినా పెట్రోల్ బంక్‌ల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనం ఇస్తున్నాయి. హైదరాబాద్ సహా జిల్లాల్లో ఇదే పరిస్థితి. పెట్రోల్, డీజిల్ కొరతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. పశ్చిమాసియా దేశాల్లో యుద్ధం కారణంగా వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత నెలకొందంటూ పుకార్లు షికార్లు చేయడంతో ప్రజలు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. కొరత లేదని అధికారులు, పెట్రోల్ బంక్ నిర్వాహకులు స్పష్టం చేస్తున్నప్పటికీ ప్రజలు మాత్రం భయందోళనతో గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకులకు పరుగులు తీస్తున్నారు. ఖాళీ సిలిండర్లతో ఏజెన్సీల వద్ద.. వాహనాలతో పెట్రోల్ బంకుల వద్ద రాత్రీపగలు తేడా లేకుండా గంటల తరబడి బారులు తీరుతున్నారు. దీంతో పెట్రోల్ బంకుల్లో నిల్వలు ఎప్పటికప్పుడూ ఖాళీ అయ్యి నో స్టాక్ బోర్డులు పెడుతున్నారు. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో పెట్రోల్ బంక్‌ల వద్ద వాహనదారుల రద్దీ నెలకొంది. సీఎన్‌జీ గ్యాస్ కోసం దాదాపు 3 కిలోమీటర్ల వరకు ఆటోలు బారులు తీరాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఇంధన కొరతపై వస్తున్న వార్తలను తెలంగాణ పెట్రోలియం అసోసియేషన్ ఖండించింది. ఇంధన కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందొద్దని ప్రకటించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 460కి పైగా పెట్రోల్ బంకులు ఉండగా, అందులో 95 స్టేషన్లలో గ్యాస్ పంపులు అందుబాటులో ఉన్నాయి. మరో 35 కేంద్రాల్లో నేచురల్ గ్యాస్ కేంద్రాలు కొనసాగుతున్నాయి. కూకట్‌పల్లి, ప్రగతినగర్, ఎర్రగడ్డ, సనత్‌నగర్, అమీర్‌పేట, సికింద్రాబాద్, బేగంపేట, ఖైరతాబాద్, లక్డీకాపూల్, అబిడ్స్, ఎల్బీనగర్, వనస్థలిపురంలోని పెట్రోల్ బంక్‌ల వద్ద వాహనదారులు క్యూ కట్టారు. కొన్ని చోట్ల గంటల తరబడి వేచి చూశారు. ఓ వైపు పెట్రోల్ కొరత లేదంటూనే మరోవైపు బంక్‌లో గంటల తరబడి నిలబడితే బంక్ సిబ్బంది కేవలం అరకొరగా పెట్రోల్ కొడుతున్నారని సిటీజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## దద్దరిల్లిన ఇరాన్, ఇజ్రాయెల్!

- ✶ మరింత ఉధృతంగా పరస్పర దాడులు.!
- ✶ ఇరాన్‌లోని బుషెహర్ అణుప్లాంటుపై దాడి
- ✶ టెహ్రాన్‌లో నిరంతరాయంగా పేలుళ్లు
- ✶ భారీగా ప్రతిదాడులకు దిగిన ఇరాన్
- ✶ కువైట్ విమానాశ్రయంలో అలజడి
- ✶ బుషెహర్ అణు విద్యుత్ కేంద్రంపై మరోదాడి!
- ✶ అమెరికా ఎఫ్/ఏ-18ను కూల్చేశాం: ఐఆర్‌జీసీ
- ✶ పర్షియన్ గల్ఫ్‌లో చిక్కుకున్న 2,000 నౌకలు
- ✶ అబ్రహం లింకన్ యుద్ధనౌకపైకి క్షిపణులు

దాడులకు కొన్ని రోజులు విరామం ఇస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన మరుసటి రోజే ఇరాన్, ఇజ్రాయెల్ పేలుళ్లతో దద్దరిల్లాయి. పరస్పరం దాడులను మరింత ఉధృతం చేశాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తోపాటు ఇతర ప్రాంతాలపై ఇప్పటివరకు ఏకంగా 15 వేల బాంబులు వేసినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది.



# వందేళ్ల వైభవం.. నిరుపమాన ప్రగతికి నిదర్శనం ఆంధ్ర విశ్వవిద్యాలయం

-ఏయూ స్నాతకోత్సవంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, ఛాన్సలర్ అబ్దుల్ నజీర్
-ఘనంగా ఆంధ్ర విశ్వకళాపరిషత్ 91, 92వ స్నాతకోత్సవం, అవార్డుల ప్రదానోత్సవం
-బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ చైర్మన్, ఏయూ పూర్వ విద్యార్థి డాక్టర్ పూర్ణచంద్రరావు సగ్గుర్తి
-కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత తల్లావజ్జల పతంజలి శాస్త్రిలకు డాక్టరేట్ అవార్డుల ప్రదానం

విశాఖపట్నం, మార్చి 25 : వందేళ్ల వైభవానికి, నిరుపమాన ప్రగతికి ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రత్యేక నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కొనియాడారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కన్వెన్షన్ సెంటర్లో బుధవారం నిర్వహించిన 91వ, 92వ స్నాతకోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విశ్వవిద్యాలయ వందేళ్ల ప్రస్థానాన్ని ప్రశంసిస్తూ ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. శతాబ్ద కాలంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యా, పరిశోధన, ఆవిష్కరణ రంగాల్లో సాధించిన ప్రగతి దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. "ఒక విద్యాసంస్థగా ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయం, నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన జ్ఞానపీఠంగా అవతరించడం విశేషం" అని ఉద్ఘాటించారు.





# నవమికి ముందే రాములోరికి గిరి ప్రదక్షిణ సుమమాల

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం గిరిప్రదక్షిణ మార్గాన్ని వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆలయాల అభివృద్ధికి, హిందూ ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఆలయాల పవిత్రతను కాపాడటంతోపాటు దేశ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తామని హామీ ఇచ్చారు. విజయనగరం జిల్లా నెలిమర్ల నియోజకవర్గంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం గిరి ప్రదక్షిణ మార్గాన్ని బుధవారం వర్చువల్ గా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రారంభించారు. సీతారామునిపేట కూడలి నుంచి నీలాచలం కొండ వరకు రూ.3.40 కోట్ల ఉపాధి హామీ నిధులతో 3.70 కిలోమీటర్ల మేర ఈ రహదారిని నిర్మించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారు, శ్రీమతి వంగలపూడి అనిత గారు, శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారు, పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు గారు, శాసనసభ్యులు లోకం మాధవి గారు, శ్రీమతి పూసపాటి అదితి విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "భారతదేశంలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో రామతీర్థం ఒకటి. ఈ క్షేత్రంలో రామాయణ, మహా భారత కాలం నాటి ఆనవాళ్లు ఉన్నాయి. అంతటి పవిత్రత కలిగిన రామతీర్థం కొండ చుట్టూ భక్తితో ప్రదక్షిణ చేస్తే ముక్తిని పొందుతారన్నది భక్తుల నమ్మిక. అందుకే వైకుంఠ ఏకాదశి, శివరాత్రి పర్వదినాల్లో బోదికొండగా పిలుచుకునే రామతీర్థం గిరి చుట్టూ వేలాది మంది భక్తులు ప్రదక్షిణ చేసి మొక్కులు తీర్చుకుంటారు.

**రాళ్లు, ముళ్ల కంపలతో భక్తులు ఇబ్బందిపడేవారు**

రామతీర్థం గిరి ప్రదక్షిణ మార్గం గతంలో రాళ్లు, రప్పలు, ముళ్ల కంపలతో నిండి ఉండేది. గిరిప్రదక్షిణకు వచ్చే భక్తులు కష్టమైనా ఆ మార్గంలోనే నడిచేవారు. ఈ విషయాన్ని స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి లోకం మాధవి గారితోపాటు కొందరు భక్తులు నా దృష్టికి తీసుకువచ్చారు. శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఆలయాల పవిత్రతను సంరక్షించే చర్యల్లో భాగంగా రామతీర్థం కొండ చుట్టూ రోడ్డు నిర్మించే బాధ్యతను భుజాన వేసుకున్నాం. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి రూ. 3.40 కోట్లు వెచ్చించి గిరిప్రదక్షిణ మార్గంలో బీటీ రోడ్డు నిర్మించాం. అధికారుల సహకారంతో శ్రీరామ నవమికి రెండు రోజుల ముందే రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాం.

**20 నెలల్లో రూ. 40 కోట్లు వెచ్చించాం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆలయాల పవిత్రతను కాపాడే చర్యల్లో భాగంగా గడచిన 20 నెలల కాలంలో ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్, సాస్కీ నిధులు రూ. 40 కోట్లకు పైగా వెచ్చించి రాష్ట్ర వ్యాప్తంగా 22 ప్రధాన ఆలయాలకు రోడ్ల సౌకర్యం కల్పించాం. శివరాత్రికి ముందు శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చాం. కోటప్పకొండ గిరిప్రదక్షిణ మార్గంలో రోడ్డు మంజూరు చేశాం. ఈ రోజున రాములవారి భక్తుల కోసం రామతీర్థం గిరిప్రదక్షిణ రోడ్డుని అందుబాటులోకి తెచ్చాం.

**గత ప్రభుత్వ పాలనలో రాముల వారి విగ్రహానికి శిరచ్ఛేదం వేదన కలిగించింది**

గత ప్రభుత్వం హయాంలో ఇదే రామతీర్థం పుణ్యక్షేత్రంలో రాములవారి విగ్రహం శిరచ్ఛేదం చేస్తే కోట్లాది మంది హిందువు భక్తులు బాధకి గురయ్యారు. వారిలో నేనూ ఒకడిని. ఆ ఘటన తీవ్ర వేదన కలిగించింది. ఈ రోజున ఆలయానికి గిరి ప్రదక్షిణ మార్గాన్ని సుందరంగా నిర్మించడం ద్వారా స్వామిని ఈ రూపంలో సేవించుకునే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నాను. సంస్కృతి సంప్రదాయాలను కూటమి ప్రభుత్వం కాపాడుతుంది" అన్నారు.

# ట్రంప్ 'వార్' వార్నింగ్

క్యూబా ముందు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెండు ఆప్షన్లు ఉంచారని సమాచారం. ఒకటి వాషింగ్టన్ విధించే షరతులకు లొంగిపోయి రాజీ పడటం, లేదా సైనిక చర్యను ఎదుర్కోవడం. ఈ నేపథ్యంలో క్యూబా అధ్యక్షుడు మిగెల్ డియాజ్-కానెల్ తమ దేశ సైన్యాన్ని, ప్రజలను అప్రమత్తం చేశారు. అమెరికా దాడిని తిప్పికొట్టడానికి సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అయితే, ఈ సన్నాహాలు కేవలం ఆత్మరక్షణ కోసమేనని ఆయన స్పష్టం చేశారు. సంక్షోభాన్ని నివారించేందుకు ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు జరుగుతున్నట్లు క్యూబా ఉప విదేశాంగ మంత్రి కార్లోస్ ఫెర్నాండెజ్ డి కోసియో తెలిపారు. అయితే, ఈ చర్చల్లో అమెరికా ఒక కఠినమైన షరతు పెట్టినట్లు తెలుస్తోంది. క్యూబా అధ్యక్షుడు మిగెల్ డియాజ్-కానెల్ తన పదవి నుంచి తప్పుకోవాలని అమెరికా డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. అన్ని అంశాలపై చర్చలకు సిద్ధమే కానీ, దేశ రాజకీయ నిర్మాణం, అధ్యక్ష పదవి విషయంలో మాత్రం రాజీ పడే ప్రసక్తే లేదని క్యూబా తేల్చి చెప్పిందని తెలుస్తుంది.

**అంధకారంలో క్యూబా**

యుద్ధ భయం ఒకవైపు ఉంటే, ఇంధన సంక్షోభం క్యూబాను కోలుకోలేని దెబ్బ తీస్తోంది. గత వారంలో రెండుసార్లు నేషనల్ గ్రిడ్ విఫలమవడంతో దేశమంతా అంధకారంలో మునిగిపోయింది. ఆసుపత్రుల్లో విద్యుత్ లేక శస్త్రచికిత్సలు నిలిచిపోయాయి. పెట్రోల్, డీజిల్ దొరక్క వాహనాలు రోడ్ల మీద నిలిచిపోగా, విమాన సర్వీసులు కూడా రద్దయ్యాయి. గతంలో వెనిజులా నుంచి క్యూబాకు ఉచితంగా చమురు అందేది. కానీ వెనిజులాపై అమెరికా దాడి తర్వాత ఆ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. క్యూబాకు చమురు అమ్మే దేశాలపై భారీ సుంకాలు విధిస్తామని ట్రంప్ హెచ్చరించడంతో పరిస్థితి మరింత దిగజారింది. గతంలో వెనిజులాలో నికోలస్ మదురోను గద్దె దించేందుకు అమెరికా ఎలాంటి వ్యూహాలను అనుసరించిందో, ఇప్పుడు క్యూబా విషయంలోనూ అవే కనిపిస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆర్థిక ఆంక్షల ద్వారా దేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేసి, ఆపై సైనిక చర్యకు దిగే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది.

# దేశంలో కొత్తగా 100 ఎయిర్‌పోర్టులు, 200 హెలిప్యాడ్స్

దీనిలో భాగంగా పవన్ హన్స్ కోసం రెండు హెచ్ఏఎల్ ధ్రువ్ హెలికాప్టర్లు, అలయన్స్ ఎయిర్ కోసం రెండు హెచ్ఏఎల్ డోర్నియర్ విమానాలు కేటాయించారు. విమానయాన సంస్థలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు 'వయబిలిటీ గ్యాప్ ఫండింగ్' (ఎ+ఫ్) కింద రూ. 10,043 కోట్లు కేటాయించారు. దీనివల్ల మారుమూల ప్రాంతాలకు కూడా తక్కువ ధరకే విమాన టికెట్లు అందుబాటులోకి వస్తాయి. 2016లో ప్రారంభించిన ఉడాన్ పథకం ద్వారా, 2026 ఫిబ్రవరి వరకు 95 విమానాశ్రయాలు, హెలిపోర్ట్‌లు, వాటర్ ఏరోడ్రోమ్ ప్రారంభించింది. ఈ కార్యక్రమం కింద 3.41 లక్షల విమాన సర్వీసులు సేవలు అందించాయి. మొత్తం 1.62 కోట్ల ప్రయాణికులు ప్రయాణించారు.

# దద్దరిల్లిన ఇరాన్, ఇజ్రాయెల్!

ఇజ్రాయెల్‌లోని టెల్అవీవ్ ఇతర నగరాలపై ఇరాన్ క్లస్టర్ వార్‌హెడ్ ఉన్న క్షిపణులతో విరుచుకుపడింది. అదే సమయంలో పశ్చిమాసియాలోని లక్ష్యాలపైనా దాడులు చేసింది. కువైట్ విమానాశ్రయంలో ఇంధన ట్యాంకులు పేలిపోయి భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. మరోవైపు అమెరికా 82వ ఎయిర్‌బార్న్ డివిజన్‌కు చెందిన వెయ్యి మంది సైనికులను పశ్చిమాసియాకు తరలిస్తున్నట్టు అమెరికా రక్షణశాఖ అధికారులను ఉటంకిస్తూ రాయిటర్స్ కథనం ప్రచురించింది. ఇరాన్‌తో కాల్పుల విరమణపై చర్చలు జరుగుతున్న క్రమంలో బలగాల తరలింపు చర్చనీయాంశంగా మారింది.

**బుషెహర్ అణు విద్యుత్ కేంద్రంపై మరోదాడి!**

ఇరాన్‌లోని బుషెహర్ అణు విద్యుత్ కేంద్రంపై మరోసారి దాడి జరిగింది. మంగళవారం రాత్రి ప్లాంటులోని ప్రధాన అణు రియాక్టర్‌కు అతి సమీపంలో దాడి జరిగిందని.. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి అని ఇరాన్ ప్రకటించింది. ఈ వివరాలను అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ)కు అందజేసింది. దీనిపై సమీక్షించిన ఐఏఈఏ.. బుషెహర్ ప్లాంటుపై దాడి జరిగిందని నిర్ధారించింది. అయితే ప్లాంటుకు ప్రమాదమేమీ లేదని, అణుధార్మికత లీక్ కావడం లేదని ప్రకటించింది.

**అమెరికా ఎఫ్/ఏ-18ను కూల్చేశాం: ఐఆర్‌జీసీ**

అమెరికాకు చెందిన ఎఫ్/ఏ-18 ఫైటర్‌ను కూల్చేశామని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) బుధవారం ప్రకటించింది. దాడిలో దెబ్బతిన్న విమానం సముద్రంలో కూలిపోయినట్టు పేర్కొంది. ఇరాన్ దేశీయ రక్షణ వ్యవస్థలతో విజయవంతంగా కూల్చిన నాలుగో శత్రు యుద్ధ విమానం ఇదని తెలిపింది. ఈ మేరకు ఇరాన్ అధికారిక టీవీ చానల్ ప్రెస్ టీవీ ఒక వీడియోను విడుదల చేసింది. దూసుకెళుతున్న ఫైటర్ విమానాన్ని ఇంటర్‌సెప్టర్ క్షిపణి ఢీకొన్న దృశ్యాలు అందులో ఉన్నాయి.

**పర్షియన్ గల్ఫ్‌లో చిక్కుకున్న 2,000 నౌకలు**

హోర్ముజ్ జలసంధి మూసివేత కారణంగా పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 2 వేల వాణిజ్య నౌకలు చిక్కుకుపోయాయని, వాటిలో 20 వేల మందికిపైగా సిబ్బంది ఉన్నారని అంతర్జాతీయ జలరవాణా సంస్థ (ఐఎంఓ) బుధవారం ప్రకటించింది. సుమారు నెల రోజులుగా నౌకల్లోనే ఉన్న సిబ్బంది తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఐఎంఓ సెక్రెటరీ జనరల్ ఆర్సెనియో డొమినగ్వెజ్ పేర్కొన్నారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల్లో ఆ ప్రాంతంలోని నౌకల రక్షణకు ఎలాంటి భరోసా లేకుండా పోయిందని చెప్పారు.

**అబ్రహం లింకన్ యుద్ధనౌకపైకి క్షిపణులు**

అమెరికా విమాన వాహక యుద్ధ నౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌పై ఇరాన్ క్షిపణులతో దాడి చేసింది. ఆ క్షిపణులు నౌకకు తగిలి నష్టం కలిగించాయని పేర్కొంది. ఈ మేరకు ఇరాన్ అధికారిక టీవీ చానల్ ప్రెస్ టీవీ కథనం ప్రసారం చేసింది. అబ్రహం లింకన్ నౌక తమ నిఘా పరిధిలోకి వచ్చిందని, అది ఇరాన్ ప్రాదేశిక జలాలకు సమీపంగా వస్తే దాడి చేస్తామని ఇరాన్ నేవీ కమాండర్ షహ్రామ్ ఇరానీ అంతకుముందే హెచ్చరించడం గమనార్హం. అయితే ఇరాన్ క్షిపణుల ప్రయోగం గురించిగానీ, లింకన్ నౌకకు ఏదైనా నష్టం జరిగిందా అనే అంశంపైగానీ అమెరికా నుంచి ఎటువంటి ప్రకటనా వెలువడలేదు.

# వందేళ్ల వైభవం.. నిరుపమాన ప్రగతికి నిదర్శనం ఆంధ్ర విశ్వవిద్యాలయం

గత వందేళ్లలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వేలాది మంది విద్యార్థులను సమాజానికి అందించి, వారు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించడం ఈ సంస్థ గొప్పతనానికి నిదర్శనమన్నారు. విజ్ఞానం, విలువలు, సేవా దృక్పథం కలిగిన పౌరులను తీర్చిదిద్దడంలో విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషించిందన్నారు. విశ్వవిద్యాలయం స్థాపనలో ప్రముఖులైన సర్ సి.ఆర్. రెడ్డి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ వి.ఎస్. కృష్ణ వంటి మహనీయుల దూరదృష్టి, సేవలను ఈ సందర్భంగా గవర్నర్ స్మరించుకున్నారు. నోబెల్ బహుమతి గ్రహీత సి.వి. రామన్, గణాంక శాస్త్రవేత్త సి.ఆర్. రావు వంటి గొప్ప వ్యక్తులు ఈ విశ్వవిద్యాలయానికి చెందినవారిగా నిలవడం గర్వకారణమని అన్నారు. ప్రస్తుతం ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాక్ ఏ++ హోదాతో పాటు ఐఎస్వో గుర్తింపుతో విద్యా ప్రమాణాలను నిలబెట్టుకుంటూ, పరిశోధన, స్టార్టప్‌లు, పేటెంట్ నమోదు, క్రీడలు, సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉందని గవర్నర్ గుర్తు చేశారు.

**డిగ్రీ సాధన ముగింపు కాదు.. కొత్త ప్రయాణానికి ఆరంభం**

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డిగ్రీ సాధన ఒక ముగింపు కాదు, కొత్త ప్రయాణానికి ఆరంభమని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసం, కష్టపడే తత్వం, నైతిక విలువలతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని సూచించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లో రాజకీయాలకు దూరంగా ఉండి విద్య, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. చివరిగా, పట్టాలు, పతకాలు అందుకున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, వారు సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

**పూర్ణచంద్రరావు సగ్గుర్తి, తల్లావజ్జల పతంజలి శాస్త్రిలకు డాక్టరేట్ అవార్డుల ప్రదానం**

కార్యక్రమంలో భాగంగా ఏయూ పూర్వ విద్యార్థి, బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ చైర్మన్ డాక్టర్ పూర్ణచంద్రరావు సగ్గుర్తికి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత తల్లావజ్జల పతంజలి శాస్త్రిలకు గవర్నర్ చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. వీరితో పాటు జియో, సివిల్ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ప్రొ. పి. జగదీశ్వరరావు, ప్రొ. సి.ఎన్.వి. సత్యనారాయణ రెడ్డిలకు బెస్ట్ రీసెర్చ్ అవార్డులు అందజేశారు. ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ విభాగం నుంచి ఎనిమిది మంది, ఫ్యాకల్టీ ఆఫ్ లా నుంచి ఇద్దరు, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్, ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ సైన్స్ నుంచి ఏడుగురు మొత్తం 17 మంది రీసెర్చ్ మెడల్స్ అందుకున్నారు. ఇదే క్రమంలో 13 మంది రీసెర్చ్ ప్రైజ్‌లు, ఏడుగురు ఎం.ఫిల్ డిగ్రీలను, 441 మంది పీహెచ్డీ డిగ్రీలను తీసుకున్నారు. యూజీ పీజీ మెడల్స్ 174, యూజీ పీజీ ప్రైజులు 437, మొత్తం యూజీ పీజీ ప్రైజులు, మెడల్స్ 148 మంది అతిథుల చేతుల మీదుగా స్వీకరించారు.

**ప్రపంచ ఆర్థిక రంగంలో భారత్‌కు అపార అవకాశాలు: డాక్టర్ పూర్ణ చంద్రరావు సగ్గుర్తి**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ వేగంగా ఎదుగుతూ కీలక స్థానాన్ని సంపాదించుకుంటోందని, రాబోయే సంవత్సరాల్లో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించే అవకాశాలు ఉన్నాయని బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ చైర్మన్, ఆంధ్ర విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి డాక్టర్ పూర్ణ చంద్రరావు సగ్గుర్తి పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత గ్లోబల్ ఆర్థిక పరిస్థితుల్లో భారత్ 7.5 శాతం వృద్ధి రేటుతో ముందుకు సాగుతూ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా భారత యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అగ్రగామి సంస్థగా నిలుస్తోందని, ఆస్తుల పరంగా అమెరికాలో రెండో స్థానంలో ఉండటంతో పాటు మార్కెట్ విలువ పరంగా కూడా ప్రముఖ స్థానాన్ని సంపాదించిందన్నారు. 2025లో 30.5 బిలియన్ డాలర్ల నికర లాభాన్ని ఆర్జించడం సంస్థ బలాన్ని ప్రతిబింబిస్తోందని తెలిపారు.

**విశాఖతో, ఏయూతో ఆత్మీయ అనుబంధం**

తన స్వస్థలమైన విశాఖపట్నంలో ఈ గౌరవాన్ని అందుకోవడం గర్వకారణమని డాక్టర్ పూర్ణ చంద్రరావు అన్నారు. తన కుటుంబంలో ఎనిమిది మంది ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులయ్యారని, తన మావయ్య ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు 1984-87 మధ్య విశ్వవిద్యాలయంలో కీలక బాధ్యతలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా తమ ప్రతిభను చాటగలరని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. "ఋఖఅ-నశీ ఫ్ఓబఎవ" (చేయగలను అనే నమ్మకం)తో ముందుకు సాగాలని, "×ట ఓ అర్ శీ ఎవ, ఓ అం బజ్ఞ్ శీ ఎవ" అనే సూత్రాన్ని జీవితంలో ఆచరణలో పెట్టాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక, వైద్య రంగాల్లో భారతీయులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ, పట్టభద్రులైన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. వారు తమ ప్రతిభతో దేశానికి, సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

**ఎస్‌డీజీ లక్ష్యాల సాధనలో గర్వించదగ్గ స్థాయికి చేరుకోవాలి: వీసీ జి.పి. రాజశేఖర్**

ఆంధ్ర విశ్వవిద్యాలయం సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీజీ) సాధనలో గర్వించదగ్గ స్థాయికి చేరుకోవాలని, విశ్వవిద్యాలయ కీర్తి ప్రతిష్టలు ఎల్లప్పుడూ ఉన్నత శిఖరాల్లో నిలవాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి జి.పి. రాజశేఖర్ ఆకాంక్షించారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయ పురోగతికి ఛాన్సలర్ అందిస్తున్న ప్రోత్సాహం, మార్గదర్శకత్వం కీలకమని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, అకాడెమిక్ సెనేట్ సభ్యులు, మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ విద్యాశాఖ ఉన్నతాధికారులు, కార్యదర్శి, ఏపీఎస్సీహెచ్ఈ ఛైర్మన్ తదితరులు శతాబ్ది వేడుకలకు అందించిన సహకారం విశేషమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశ్వవిద్యాలయానికి అందిస్తున్న ఆదరణ, నిధుల సంస్థల సహకారం అభినందనీయమన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి తోడ్పడుతున్న విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వారి అంకితభావం, ఉత్సాహం, జిజ్ఞాస వల్లనే విశ్వవిద్యాలయం ఈ స్థాయికి చేరుకుందని అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం తన రెండవ శతాబ్దంలోకి అడుగుపెడుతున్న ఈ కీలక సమయంలో విజ్ఞానం, సమగ్రత, ఆవిష్కరణలతో పాటు దేశం, సమాజం పట్ల ఉన్న బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఏయూ పూర్వ వీసీలు, ఇతర యూనివర్శిటీలకు చెందిన ప్రస్తుత వీసీలు, ఏయూ రెక్టార్, రిజిస్ట్రార్, ఆచార్యులు, , ఇతర ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెట్రోల్ పరేషాన్

నగరంలోని మూసారాంబాగ్ ప్రాంతంలోని ఒక పెట్రోల్ బంకులో బైకుకు రూ.200.. కారుకు రూ.1000 పెట్రోల్ మాత్రమేనంటూ బోర్డులు పెట్టేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కొంతమంది బాటిల్స్, డబ్బాల్లో నింపి పెట్టుకోవడం గమనార్హం.

**సీఎన్‌జీ గ్యాస్ కోసం బారులు :** సీఎన్‌జీ గ్యాస్ కోసం బుధవారం అంబర్‌పేటలో మూడు కిలోమీటర్ల మేర క్యూలైన్‌లో వేచి ఉండటం ఇందనం కొరత పరిస్థితికి అద్దం పడుతున్నది. హైదరాబాద్ సహా జిల్లాల్లోనూ పలు చోట్ల కొన్ని బంకులు మూతపడ్డాయి. నగరంలో వాహన ఎల్‌పీజీ గ్యాస్ ధరలు ఇష్టానుసారంగా పెంచుతున్నారని ఆటో డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు. సికింద్రాబాద్, దిల్‌సుఖ్‌నగర్, అమీర్‌పేట్, సనత్‌నగర్, ఎల్‌బీనగర్, మెహిదీపట్నం తదితర ప్రాంతాల్లోని బంక్‌ల వద్ద ఆటోలు ఎల్‌పీజీ, సీఎన్‌జీ కోసం భారీగా క్యూ కట్టాయి.

**మూడింతలు పెరిగిన పెట్రోల్, డీజిల్ డిమాండ్ :** రోడ్డెక్కిన తర్వాత ఏ బంకు దగ్గర చూసినా క్యూలే దర్శనమిస్తున్నాయి. వందల సంఖ్యలో కార్లు, బైక్‌లు పెట్రోల్, డీజిల్ కోసం నిలబడ్డ దృశ్యాలే కనబడుతున్నాయి. మరో రెండ్రోజులు పోతే అస్సలు దొరకదంట.. బంకులు మూసేసి లాక్‌డౌన్ పెడతారంట అనే ప్రచారం విపరీతంగా జరిగింది. ఇదే సమయంలో చాలా బంకుల దగ్గర నో స్టాక్ బోర్డులు కనిపిస్తుండటంతో వాహనదారుల్లో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలోనే వాహనదారులు పెట్రోల్, డీజిల్ కోసం బంకులకు పరుగులు తీస్తున్నారు. ధర ఎంత పెరిగినా.. రూ.100 మాత్రమే కొట్టించుకునే బ్యాచ్ సైతం రూ.ఇప్పుడు రూ.500కు పైగా కొట్టించేస్తున్నారు. కొంత మంది అప్పులు చేసి మరీ పెద్ద వాహనాల్లో ఫుల్ ట్యాంక్ చేయిస్తున్నారు. మంగళవారం రాత్రి నుంచే జిల్లాల్లోని ప్రతి పట్టణ కేంద్రంలో పెట్రోల్ బంకుల వద్ద భారీగా వాహనదారులు పెట్రోల్, డీజిల్ కోసం బారులు తీరారు. మరి కొందరైతే వాటర్ క్యాన్లు, ప్లాస్టిక్ డబ్బాలతో పెట్రోల్ బంక్‌కు పరుగులు తీస్తున్నారు. ఆదిలాబాద్‌లోని దస్నాపూర్‌లోని పెట్రోల్ బంక్‌లో మాత్రం బంక్ నిర్వాహకులు ఎలాంటి కొరత లేదంటూ మైక్ ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. వాటర్ బాటిళ్లతో వచ్చే వారికి పెట్రోల్ పోయడం లేదు. పుకార్ల కారణంగానే ఈ సమస్య వచ్చిందని అధికారులు అంటున్నారు.

# ఇక్కడ కోర్టు చేపిన వినేది లేదంటున్నా అధికారులు

**-యధాస్థితి ని కొనసాగించాలని కార్పొరేషన్ కు చెప్పిన లెక్క చేయని మున్సిపల్ అధికారులు**
**-ఔరా అంటున్న ప్రజలు**
**-కోర్టుధికారం పై మళ్ళీ హై కోర్టు ను ఆశ్రయించిన బాధితులు**
**- కార్పొరేషన్ అధికారులతీరు పై విమర్శలు**

నెల్లూరు సిటీ : నెల్లూరు నగరం లో మున్సిపల్ అధికారులు ఇరిగేషన్ శాఖ కు చెందిన పంటకాలువల ఆధునిక రణ పేరుతో సొంత భూములలో ఇళ్ళుప్రతికేందు పెట్టుకున్న దుకాణాలను నిలువున్న కూలచేస్తున్నారని పేద ప్రజలు లబోదిబో మంటున్నారు...కార్పొరేషన్ అధికారులతీరు పై సర్వత్ర విమర్శలు వెలువెత్తున్నాయి..అసలు పంట కాలువలను ఆక్రమించుకొని భవనాలు హోటల్స్ పెద్ద పెద్ద మల్స్ నిర్మిస్తుంటే చూస్తువున్న టౌన్ ప్లానింగ్ అయితే నేమి కార్పొరేషన్ ప్రధాన అధికారులు అయితే నేమి ఎందుకు మౌనం దాల్చారు... దీని వెనుక ఏమి ఉంది అంటున్న ప్రజలసమాధానం అయితే చెప్పలేకున్నారు... అదేమంటే కమిషనర్ చెప్పారు మేం మా పని చేస్తున్నాం అంటున్నరు.... తాజా నెల్లూరు నగరం లో ని సి ఏ యం, స్కూల్ లు సమీపంలో తూర్పు భాగం లో దాదాపు 40,ఏళ్ల క్రితం పాముల మన్యం స్టలం లో కొనుగోలు చేసుకొన్ని ఒక చిన్న ఇల్లు ఒక



టిఫిన్ అంగడి పెట్టుకొని జీవిస్తున్నారు.. ప్రభావతి చిట్టీ బాబులు గత మూడు నెలల క్రితం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వచ్చి కాలువల ఆధునికరణ చేస్తున్నారు అన్ని చెప్పి ఆక్రమణలు తొలగిస్తామని చెప్పారు... స్థలం పాముల మన్యం అన్ని అందులో వివాదం వస్తే కోర్టు లో కేసు నడిచి కోర్టు తమకు కోర్టు రిజిస్ట్రేషన్ చేసిందని చిట్టి బాబూ కార్పొరేషన్ అధికారులకు తెలిపి తమ పత్రాలు చూపించారు. కొద్దీ రోజులతర్వాత ఎవరు లేని సమయంలో వారి జీవనదారమైన టిఫిన్ షాపును ఎలాంటి నోటీసులు ఇవ్వకుండాకూల్చేశారు..ఎవరు కూల్చారు అంతే టౌన్ ప్లానింగ్ అధికారులు అని వార్డు ప్లానింగ్ సెక్రెటరీ అన్ని ఒకరి పై ఒక్కరు చెప్పారు.. ఈ చర్యలు కరెక్టే కావని జిల్లా కలెక్టర్ కమిషనర్,ఇరిగేషన్ యస్ఈ లకు పిర్యాదు చేశారు బాధితులకుటుంబం.అయిన ఎవరు స్పందించక పోవడం తో ఇక హైకోర్టును ఆశ్రయంచారు బాధిత కుటుంబం తదుపరి హై కోర్టు స్టేటస్ కో యధా స్థితి ని కొనసాగించాల ని ఆదేశాలు జరిచేసింది..ఈ నెల 2/వ తేదిన ఇక నైనా మున్సిపల్ అధికారులు కనీసం కోర్టు ఆదేశాలు పాటిస్తారని కోర్టు ముందు అందరు సమానమే అన్ని అనుకొంటే నిన్నటి రోజు మిగతా ఇంటి గోడను కూల్చేసారు.. మరి ఈ పనులను పర్యవేక్షణ చేసే అధికారులు తాము ఏమి చేస్తున్నామో అన్ని కూడ ఆలోచన చేయాలెదు.. కనీసంఒక నిరుపేద కుటుంబం న్యాయం కోసం కోర్టు ను ఆశ్రయించి ఉంది.. రేపు మనం కోర్టు దిక్కరణ క్రింద నిలబడాల్సి వస్తుందని తెలియదా?..అక్కడ విధులు నిర్వహిస్తన్న అధికారులు చాలా నిర్లక్ష్యం గా వ్యవహారిస్తున్న రని నగరప్రజలు అంటున్న రు.

**కోర్టు ఆదేశాలు దిక్కరించారు... బాధితులు... చిట్టి బాబూ...**

తమ కు అన్ని హకులు ఉన్న తమ ఇంటి ని కూల్చివేసిన అధికారులు అందరి మీద కోర్టు దిక్కరణ క్రింద తాము హైకోర్టు కు తెలిపి బాద్యులైన అధికారులను కోర్టు ముందు నిలబెడతామబాధితులు చెప్పారు.... మొత్తం మీద కాలువ ల ఆధునిమరణ రోడ్ల ఆధునికరణ పేరు తో జరుగుతున్న పనులపై పెద్ద ఎత్తున్న ప్రభుత్వం విమర్శలు వెలువెత్తున్నాయి...

## అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం గోకివాడ గ్రామంలో శ్రీ సీతారాముల పెండ్లి రాట



**విజ్ఞాన పత్రిక రాంబిల్లి రిపోర్టర్ కోటిని బాబురావు** అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం గోకివాడ గ్రామంలో గల రామాలయం వద్ద శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణ నిమిత్తం ఈరోజు అంగరంగ వైభవంగా పెండ్లిరాట వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరుకొండ శారద వెంకట సూర్యనారాయణ మాజీ ఎంపీటీసీ మత్తుర్తి గంగారావు గ్రామ పెద్దలు సేనాపతి సూరిబాబు, పందల శ్రీనివాసరావు ద్వారపురెడ్డి చిన్నబ్బాయి శానాపతి సత్యం (దుబాయ్) ద్వారపురెడ్డి గోవిందరావు పొట్నూరు శ్రీనివాసరావు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ద్వారపురెడ్డి నాగేశ్వరరావు సేనాపతి శేషగిరిరావు సేనాపతి రమణ పందుల సూరిబాబు నీరుకొండ దేవి తల్లి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు గోకువాడ గ్రామంలో గల హంస నందిని క్యాటరింగ్ ప్రోప్రైటర్ నీరుకొండ గణేష్ దేవి దంపతులు శ్రీ సీతారాముల కళ్యాణం జరిపించుకోవడానికి నిర్ణయించడం జరిగింది ఆ రోజున కళ్యానం మధ్యాహ్నం అన్న సమారాధన సాయంత్రం స్వామివారి ఊరేగింపు చిరతులు భజనతో కోలాటములతో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది

## .అంతర్రాష్ట్ర మత్స్యకార వివాదంపై కేంద్ర మంత్రికి వినతిపత్రం ఇచ్చిన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్

**బోగోలు : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్** రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ తమిళనాడు మరియు పుదుచ్చేరి ప్రాంతాలకు చెందిన మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్లు ఆంధ్రప్రదేశ్ సముద్ర జలాల్లోకి అక్రమంగా ప్రవేశించి చేపల వేట కొనసాగించడం వల్ల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారులకు తీవ్ర నష్టం జరుగుతోందని



కేంద్ర మత్స్యశాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్.పీ. సింగ్ బఘేల్ వినతిపత్రం అందజేశారు. ఈ సమస్య వల్ల స్థానిక మత్స్యకారుల వలలు దెబ్బతినడం, చేపల నిల్వలు తగ్గిపోవడం, జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆయన పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర స్థాయిలో సమన్వయం లోపించడం వల్ల వివాదాలు పునరావృతమవుతున్నాయని కూడా వివరించారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల అధికారులతో తక్షణ త్రిపాక్షిక సమావేశం నిర్వహించడం, దక్షిణ ప్రాంతీయ ఫిషరీస్ మేనేజ్‌మెంట్ కౌన్సిల్‌ను బలోపేతం చేయడం, తీర ప్రాంత గస్తీ చర్యలను పెంచడం, పులికాట్ సరస్సు ఇరువైపుల డ్రెడ్జింగ్ చేపట్టడం వంటి చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ చర్యలు చేపడితే చట్టవ్యవస్థ పరిరక్షణతో పాటు వేలాది మంది మత్స్యకారుల జీవనోపాధి కాపాడబడుతుందని శ్రీ బీద మస్తాన్ రావు యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకు మంత్రివర్యులు స్పందిస్తూ వెంటనే తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# 11కేవీ ట్రాన్స్ ఫార్మర్ వద్ద చెలరేగిన మంటలు

**-తృటిలో తప్పిన పెను ప్రమాదం**
**-సకాలంలో సమాచారం అందించిన సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి**
**-స్పందించిన అగ్నిమాపక, విద్యుత్ శాఖ అధికారులు**
**-ఊపిరి పీల్చుకున్న ప్రజలు**

**గూడూరు :**
నిత్యం వాహన రాకపోకలతో రద్దీగా ఉండే ప్రాంతం అది. ఒక్క సరిగా మంటలు వ్యాపించాయి. ఆ మంటల పక్కనే 11 కేవీ ట్రాన్స్ ఫార్మర్ ఉంది. ఎదురుగా అనేక దుకాణాలున్నాయి. వారందరూ మంటలు వ్యాపిస్తుంటే అందరూ తమాషా చూస్తున్నారు. అప్పుడే ఆ ప్రాంతానికి బైక్ రిపేర్ కోసం సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా అక్కడికి వచ్చారు. పరిస్థితిని గమనించారు. అగ్నిమాపక శాఖా కార్యాలయానికి సమాచారం అందించారు. ఐదు నిమిషాల్లో అగ్నిమాపక శాఖ వాహనం సంఘటన స్థలానికి వచ్చేసింది. వెంటనే మంటలను అదుపుచేశారు. అలాగే విద్యుత్ శాఖ ఏఈకి చరవాణిలో సమాచారం అందించగా ఐదుమంది సిబ్బందిని పంపించి కొద్దిసేపు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఈ సందర్భంగా సీపీఐ సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా మాట్లాడుతూ 11 కేవీ ట్రాన్స్ ఫార్మర్ వద్ద పరిసర ప్రాంతాల దుకాణదారులు వ్యర్థాలు పడవేయడం, దారినపోయే వారు బహుశా సిగరెట్ ముక్క ఆ చెత్తపై



విసిరేయడం వలన మంటలు వ్యాపించి ఉండొచ్చన్నారు. వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు స్పందించి మంటలను అర్పేయడంతో పెను ప్రమాదం తపిందన్నారు. ఈ ప్రాంతం నిత్యం వాహన రాకపోకలతో రద్దీగా ఉంటుందని, విద్యుత్ వైర్లు తెగి పడి ఉన్నా, ట్రాన్స్ ఫార్మర్ పేలి ఉన్నా పెను ప్రమాదమే సంభవించి ఉండేదన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించిన అగ్నిమాపక శాఖ అధికారులకు, విద్యుత్ శాఖ ఏఈ శ్వేతకు కృతజ్ఞతలు తెలిపారు. మంటలు ఆర్పిన వారిలో గూడూరు అగ్నిమాపక శాఖ అధికారి డివి. రమణయ్య, ఎల్ఎఫ్ డి. విజయ్ కుమార్, పి. ప్రదీప్, డ్రైవర్ శ్రీ హరి, ఆపరేటర్ కె.రవీంద్ర రెడ్డి, ఫైర్ మెన్ సిబ్బంది పాల్గొన్నారు.

## భార్య జీవిత భాగస్వామి

వివాహ బంధంతో ఏకమై
మగాడికి తోడు నీడగా
బాధ్యతలను పంచుకుంటూ
కుటుంబ గౌరవాన్ని పెంచుకుంటూ
భర్తే సర్వస్వంగా జీవితాన్ని సాగిస్తూ
మగాడి విజయానికి కారణంగా
నిలుస్తుంది నేటి భార్య

అటువంటి భార్య ఉన్నంత వరకే
భర్త యొక్క ఆటలు, పాటలు
భర్త ఆరోగ్యమైనా
భర్త ఆవేశమైనా
అది ఆనందమైనా
అది అధికారమైనా
భార్య లేని మరు క్షణమే
భర్త జీవితం అంధకారం
ఈ నిప్పులాంటి నిజం తెలుసుకొని
భర్త మసలుకోవాలి జాగ్రత్త!

రక్తం పంచుకొని పుట్టిన కొడుకు
తిన్న ఎంగిలి పళ్లెం
కడిగే తల్లి గొప్పదైతే
ఏ రక్త సంబంధం లేకుండా
పెళ్లి అనే బంధంతో
మన ఇంటికి వచ్చింది
మనం తిన్న ఎంగిలి పళ్లెం
కడిగే భార్య కూడా
అంతే గొప్పదని అర్థం చేసుకో!
భార్య అనేది బానిసకాదు
భార్య జీవిత భాగస్వామి.



**రచన : కె.మురళీమోహన్ రాజు**
**నెల్లూరు.**
**చరవాణి : 9866179385**

# పట్టణ స్థానిక సంస్థల్లో 'డీలిమిటేషన్'

**-సవరణ ఉత్తర్వులు జారీచేసిన మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ**

అమరావతి, మార్చి : రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఎన్నికైన సభ్యుల సంఖ్యను జనాభా ఆధారంగా సవరిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంగళవారం వేర్వేరు జీవోలు జారీ చేసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న 2004 మున్సిపాలిటీ నియమాలు, 2005 మున్సిపల్ కార్పొరేషన్ నియమాల్లో సవరణ ప్రతిపాదనలను ఆమోదించింది. తాజా సవరణల ప్రకారం... మున్సిపల్ కార్పొరేషన్లలో జనాభా 2లక్షల వరకూ ఉంటే 60మంది కార్పొరేటర్లు, 2లక్షల నుంచి 3లక్షల మంది ఉన్నచోట 62మంది, 3లక్షల నుంచి 4లక్షల మంది ఉంటే 66మంది, 4లక్షల నుంచి 5లక్షల మంది మధ్య ఉంటే 68మంది, 5లక్షల నుంచి 6లక్షల మంది ఉంటే 72మంది, 6లక్షల నుంచి 10లక్షల మంది ఉంటే 76మంది, 10లక్షల నుంచి 15లక్షల మంది ఉంటే 86మంది, 15లక్షలకు పైగా జనాభా ఉన్న కార్పొరేషన్లలో 120మంది కార్పొరేటర్లను నియమించుకోవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీల్లో 30వేల మంది జనాభా ఉన్నచోట 23మంది వార్డు సభ్యులు, 30వేల నుంచి 40వేల మంది ఉంటే 28మంది, 40వేల నుంచి 50వేల మంది ఉంటే 32మంది, 50 వేల నుంచి 60వేల మంది ఉంటే 36మంది, 60వేల నుంచి 80వేల మంది ఉంటే 40మంది, 80వేల నుంచి లక్ష మంది ఉంటే 44మంది, లక్ష నుంచి 1.5లక్షల మంది ఉంటే ఉంటే 48మంది, 1.50లక్షల మందికి పైగా జనాభా ఉంటే 52మంది వార్డు సభ్యులు ఉండవచ్చని పేర్కొన్నారు. ఒకసారి నిర్ణయించిన వార్డు సభ్యులు, కార్పొరేటర్ల సంఖ్యను తదుపరి జనగణన వివరాలు వెలువడే వరకు మార్చకూడదని తాజా ఉత్తర్వుల్లో ప్రభుత్వం సూచించింది. అయితే మున్సిపల్ స్థానిక సంస్థల పరిధిలో మార్పులు, కొత్తగా ఏర్పాటు లేదా అప్‌గ్రేడేషన్ జరిగిన సందర్భాల్లో మాత్రం మార్పులు చేయవచ్చని తెలిపింది.

## ఈరోజు అప్పర్ ప్రైమరీ పాఠశాల ఎన్కేపల్లి, మండల్ బోంరాస్ పేట్ యందు ఘనంగా స్వయంపాలన దినోత్సవం ఉ వార్షికోత్సవం: హెచ్ ఎం. మహేష్..



**విజ్ఞాన్ దినపత్రిక కోడంగల్ రిపోర్టర్:-** ఎంపియుపిఎస్ ఎనికేపల్లి పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు ఏ. మహేష్ కుమార్ ఆధ్వర్యంలో 15 మంది విద్యార్థులే.,. ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించి అందరి అభినందనలు పొందడం జరిగింది. ఆ తర్వాత జరిగిన వార్షికోత్సవ సమావేశానికి అధ్యక్షత వహించిన ఏ .మహేష్ కుమార్ పాఠశాల నివేదికను చదువుతూ బడిబాట లో 67 మంది విద్యార్థుల నుంచి 117 విద్యార్థుల వరకు పెరగడానికి కృషిచేసిన ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు , పత్రికా ప్రతినిధుల సహకారం మేరకు ఈ సంఖ్యను పెంచడం జరిగింది అని తెలిపారు. అలాగే పాఠశాల నుంచి ఐదు మంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికయ్యారని హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణకు సంబంధించి రెగ్యులర్ పోస్టులు మూడు మాత్రమే ఉన్న గ్రామ పెద్దలు, మండల విద్యాధికారి ఎన్ హరిలాల్ సహకారం మేరకు, అలాగే నాంది ఫౌండేషన్ వారి యొక్క సౌజన్యంతో ఇద్దరు వాలంటీర్లను , మరియు ఐజూూ వికారాబాద్ రేణుక దేవి ఆదేశాల మేరకు పాఠశాలలో ఏడు మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల యొక్క విద్యా ప్రమాణాలు మరియు క్రమశిక్షణ, మధ్యాహ్న భోజనం, అదనపు గదులు విద్యార్థుల స్థాయి పెంచడానికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. విద్యార్థులు చక్కటి అభినయంతో అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బాకారం మల్లయ్య ,తపస్ బొంరాస్ పేట్ మండల శాఖ అధ్యక్షులు బాకారం చంద్రశేఖర్ ,యుటిఎఫ్ మండల అధ్యక్షులు గౌరారం గోపాల్, జిల్లా కార్యదర్శి మల్లేష్, నరేందరు గౌడ్ పూజారి నర్సింలు, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, ఉపసర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం జ్యోతి మహేశ్వరి ,మేరాజ్ ,నరేష్, అమృత ,తల్లిదండ్రులు, మహిళా సంఘం అధ్యక్షురాలు మన్నెమ్మ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వింజమూరులో సీఎం పర్యటనకు సన్నాహాలు..!

**-ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం..!**

**-8 మండలాల నాయకులతో కీలక చర్చలు..!**

**వింజమూరు విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్** మార్చి 25న వింజమూరు పట్టణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో నిర్వహించబడుతున్న "పేదల సేవలో" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సమగ్ర సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, నియోజకవర్గంలోని 8 మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి అంశాన్ని సమగ్రంగా సమీక్షిస్తూ, ముఖ్యమంత్రి గ పర్యటన విజయవంతం కావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లపై చర్చించారు. కార్యక్రమం సజావుగా, శ్రద్ధగా, ఎటువంటి అవాంతరాలు లేకుండా జరగడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాయకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అలాగే, సభలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు, సూచనలు, సలహాలను శ్రద్ధగా విని, వాటిని అమలు చేసే విధంగా కార్యాచరణ



రూపొందించాల్సిందిగా సూచించారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, సమన్వయంతో పనిచేయాలని, చిన్న పొరపాటు కూడా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రజలకు ఉపయోగపడేలా, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన పెంచేలా ఉండాలని, ఈ కార్యక్రమం ద్వారా పేదలకు మరింత మేలు చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## మా భూమి మాకు ఇప్పించండి

**-జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన చెన్నూరు గ్రామస్తులు**



**దగదర్తి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్** మా ఆధీనంలో ఉన్న పొలాన్ని కొంతమంది రౌడీషీటర్లు దొంగ పట్టాను పుట్టించి మాపై దాడులు చేస్తున్నారని దగదర్తి మండలం చెన్నూరు గ్రామస్తులు జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భముగా బాధితుడు అద్దంకి భాస్కర్ మాట్లాడుతూ మూడు సర్వేలో 2.9 ఎకరాల భూమిని సాగు చేస్తూ బ్యాంకు నుండి కూడా రుణం పొందు ఉన్నావని మండలానికి చెందిన కొంతమంది రౌడీషీటర్లు భూమిని దొంగ పట్టా పుట్టించి పొలానికి వెళితే చంపేస్తాను బెదిరిస్తున్నారని మా భూమిని మాకు ఇప్పించాలని జిల్లా అధికారులు కోరినట్టు వారు తెలిపారు

# కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా తో వేమిరెడ్డి దంపతుల భేటీ

- పెన్నా కరకట్టల పటిష్టత, పల్లిపాడు గాంధీ ఆశ్రమ రక్షణే లక్ష్యంగా హోం మంత్రి అమిత్ షా ను కలిసిన వేమిరెడ్డి దంపతులు
- వేమిరెడ్డి దంపతులకు కేంద్రమంత్రి ఆప్యాయ పలకరింపు
- ఎన్నోయేళ్లుగా శాశ్వత పరిష్కారానికి నోచుకోని కర కట్టల పరిస్థితిపై వినతులు
- గాంధీ ఆశ్రమం నుండి పల్లిపాడు గ్రామం వరకు పెన్నా నది కుడి వైపున **167** కోట్లతో ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం.
- విడవలూరు మండలం ముదివర్తి నుండి ఊటుకూరు వరకు **95** కోట్లతో పెన్నా ఎడమ వైపు కరకట్ట ఆధునీకరణ.
- ఇందుకూరుపేట మండల పరిధిలోని పెన్నానది కుడి వైపు పొర్లు కట్టల బలోపేతానికి **69** కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు.
- చీణ=ఖీ ద్వారా పెన్నా నది కరకట్టల పటిష్టతకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సానుకూల స్పందన.

నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఢిల్లీలోని హోం మంత్రిత్వ శాఖ కార్యాలయంలో కేంద్ర హోం మంత్రి అమీత్ షా ని కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి.. వేమిరెడ్డి దంపతులను ఆప్యాయంగా పలకరించారు. పెన్నా నది కరకట్టల బలోపేతం మరియు చారిత్రక పినాకిని సత్యాగ్రహ ఆశ్రమ పరిరక్షణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక అందచేశారు. 2021 నవంబర్ నెలలో సోమశిల జలాశయం నుండి వరద నీరు పెన్నా నదిలోనికి విడుదల చేయడంతో కోవూరు నియోజకవర్గంలోని పెన్నా పొర్లు కట్టలు తెగిపోయి , బుచ్చిరెడ్డిపాలెం, కోవూరు, ఇందుకూరుపేట, విడవలూరు మండలాలు పూర్తిగా జలమయమయ్యి జనజీవనం స్తంభించిపోయిన సంఘటనలను వేమిరెడ్డి దంపతులు హోం మంత్రి అమిత్ షాకు వివరించారు. వరద బీభత్సంలో పడుగుపాడు వద్ద జాతీయ రహదారి కోతకు గురై రాకపోకలు స్తంభించి జనజీవనం స్తంభించి పోయిన సంఘటనలను హోం మంత్రి అమిత్ షా దృష్టికి తెచ్చారు. ఇందుకూరు పేట మండలంలోని దక్షిణ భారత సబర్మతిగా పేరుగాంచిన చారిత్రక పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ ఆశ్రమం సుమారు ఏడున్నర ఎకరాల మేర పెన్నానది కోతకు గురి కావడంతో గాంధీ ఆశ్రమం



ఉనికికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని వేమిరెడ్డి దంపతుల యిచ్చిన సమాచారం పట్ల హోం మంత్రి అమిత్ షా తీవ్రంగా స్పందించారు. ముదివర్తి పాలెం రాజు కాలనీ, విడవలూరు మండలం ముదివర్తి, ఊటుకూరు తదితర గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోవడంతో రవాణా వ్యవస్థ స్తంభించడంతో ప్రజలు నిత్యావసరాల కోసం తీవ్ర అవస్థలు, వేలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగి పంట పొలాల్లో ఇసుక మేటలు వేయడం, కోట్లాది రూపాయల విలువైన ఆక్వా చెరువులు వరద పాలై ఆక్వా రైతులు, మత్స్యకారులు వీధిన పడ్డ సంఘటనలను వేమిరెడ్డి దంపతులు హోం మంత్రికి తెలిపారు. అలాగే విద్యుత్ సౌకర్యాలు లేక బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఈ విపత్తుతో ఇళ్లు కూలిపోయి పశువులు వరదల్లో కొట్టుకుపోయిన దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా పెన్నా నది కరకట్టలను పటిష్టం చేయాలని వేమిరెడ్డి దంపతులు హోం మంత్రి అమిత్ షా ని కోరారు. ఇందుకూరుపేట మండలంలోని పల్లిపాడు గాంధీ ఆశ్రమం నుండి పల్లిపాడు గ్రామం వరకు పెన్నా నది కుడి వైపున 167 కోట్లతో భారీ రక్షణ గోడ నిర్మాణం, విడవలూరు మండలం ముదివర్తి నుండి ఊటుకూరు వరకు 95 కోట్లతో ఎడమ కరకట్ట ఆధునీకరణ, మరియు ఇందుకూరుపేట మండలంలో పొర్లు కట్టల బలోపేతం కోసం 69 కోట్లతో కూడిన ప్రతిపాదనలను వారు హోం మంత్రి అమిత్ షా కి సమర్పించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణే ధ్యేయంగా వేమిరెడ్డి దంపతులు చేసిన విన్నపాల పట్ల హోం హోం మంత్రి అమిత్ షా సానుకూలంగా స్పందించారు. కేంద్ర హోం శాఖ పరిధిలోని నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ ద్వారా పెన్నా కరకట్టల పటిష్టత మరియు చారిత్రక పినాకిని సత్యాగ్రహ ఆశ్రమ పరిరక్షణకు ప్రయత్నిస్తానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వేమిరెడ్డి దంపతులకు చెప్పారు. దీనిపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా కర కట్టలతో ఇబ్బందులు పడుతున్న తమ సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన వేమిరెడ్డి దంపతులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## నారాయణ ... ప్రజలే మీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి...

- ప్రభుత్వాలు ఎప్పుడు పేదల పక్షం, సామాన్యుల పక్షం ఉండాలి..
- నెల్లూరు నగరంలో ప్రజల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు
- ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**విజ్ఞాన్ దినపత్రిక టౌన్ రిపోర్టర్** ప్రభుత్వాలు ఎప్పుడు పేదల పక్షాన, సామాన్యులు పక్షాన , గొంతు లేని వారి పక్షాన గొంతుకై ఉండాలి కానీ, పేదలపై దుర్మార్గమైన విధానాలను అవలంబిస్తూ వారి గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తే నారాయణకు ప్రజల గుణపాఠం చెబుతారని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరు 46వ డివిజన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు నగరంలో పేదలు నివసించే గుడిసెలు కూడా నారాయణ కనుసన్నల్లో వేలాది రూపాయలు విధించారన్నారు. పేదలకు అండగా ఉండాల్సిన మీరు దుర్మార్గమైన విధానాలను అవలంబిస్తున్నారు... ఉన్నవారు ఎలాగైనా బతుకుతారని, పేదవారి జీవితం ఇప్పటికే చితికిపోయి ఉందని వారిపై విపరీతమైన భారాలు మోపుతున్నారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు పాల్పడితే ఊరుకునేది లేదన్నారు

## విక్రమసింహపురి యూనివర్సిటీలో బస్ స్టాప్ నిర్మాణానికి శంకుస్థాపన



నెల్లూరు: విద్యార్థుల సౌకర్యార్థం స్థానిక విక్రమసింహపురి యూనివర్సిటీ (ఖూఖ) ప్రాంగణం ముందు నూతనంగా నిర్మించనున్న బస్ స్టాప్‌కు బుధవారం ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ (చీూూ) విభాగం చొరవతో నిర్వహించారు. యూనివర్సిటీ యాజమాన్యం చేసిన విజ్ఞప్తి మేరకు, చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ (పెళ్లకూరు) ఈ బస్ స్టాప్ నిర్మాణ బాధ్యతను స్వీకరించింది. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ చాగణం గౌరీశంకర్ ఆధ్వర్యంలో వర్సిటీ క్యాంపస్ వద్ద భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, ట్రస్ట్ సీఈఓ పెనుబల్లి సీతారామ నాయుడు హాజరయ్యారు. వీరితో పాటు రిజిస్ట్రార్ డాక్టర్ సునీత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయశంకర్,డా పి. చెంచు రెడ్డి, ఎన్ఎస్ఎస్ సిబ్బంది మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ, విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సామాజిక బాధ్యతతో ముందుకొచ్చిన ట్రస్ట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ బస్ స్టాప్ నిర్మాణం పూర్తయ్యిన తరువాత దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.

## ఏపీలో తృణ ధాన్యాల కొనుగోలు, సాగును ప్రోత్సహించేందుకు కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి?



ఆంధ్రప్రదేశ్ కోసం, ముఖ్యంగా నెల్లూరులో తృణ ధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేంటని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం లోక్ సభలో ఈ మేరకు ఈ అంశంపై పలు వివరాలు కోరారు. ఏపీలో జిల్లాల నుండి సేకరించిన తృణ ధాన్యాల పరిమాణం, విలువ, సేకరణ ఏజెన్సీల వివరాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, నిల్వ మౌలిక సదుపాయాల వివరాలు, గిడ్డంగి సామర్థ్యం, ముతక ధాన్యాల సేకరణలో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీమతి నిముబెన్ జయంతిభాయ్ బంభానియా సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో తృణ/ముతక ధాన్యం సేకరణను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ లిమిటెడ్ (ూూజుజూ) నిర్వహిస్తుందని, 2023-24, 2024-25 సంవత్సరాల్లో ఖరీఫ్, రబీ సీజన్లలో 214 కోట్ల విలువైన 65146 మెట్రిక్ టన్నుల జొన్నలు సేకరించగా నెల్లూరు జిల్లాలో 3.08 కోట్ల విలువైన 912 మెట్రిక్ టన్నులు సేకరించారన్నారు. ఇక రాగులకు సంబంధించి 2023-24, 2024-25 సంవత్సరాల్లో 6.69 కోట్ల విలువైన 1597 మెట్రిక్ టన్నులు సేకరించారన్నారు. ఇక 2023-24 ఖరీఫ్ లో రాష్ట్రంలో 244, రబీ కాలంలో 60, 2024-25 ఖరీఫ్ లో 33, రబీ సీజన్ లో 245 కేంద్రాలు ఏర్పాటు చేయగా నెల్లూరు లో 6 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చిరుధాన్యాల సేకరణను పెంచడానికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. క్రింది చర్యలను తీసుకుందని చెప్పారు. చిరుధాన్యాల పంపిణీ కాలం/ నిల్వ ఉండే కాలాన్ని గతంలో ఉన్న 3 నెలల నుండి 6-10 నెలలకు పెంచామని, చిరుధాన్యాల సేకరణను ప్రోత్సహించడానికి, సేకరణ దశలో పరిపాలనా ఛార్జీలను మీూలో 1% నుండి 2%కి పెంచామన్నారు. 2023లో ప్రభుత్వం, రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ద్వారా చిరుధాన్యాల సేకరణ పరిధిని విస్తరించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా, రాబోయే మూడు సంవత్సరాల పాటు (2023 నుండి) రాగి కనీస మద్దతు ధర (మీూ)పై ఆధారపడి, ఆరు చిన్న చిరుధాన్యాలైన కొర్రలు (కంగని/కాకున్), చీనా, కోడో మిల్లెట్ (కోడో), సామలు (కుట్కి), కుట్టు మరియు అమరాంథస్ లను చేర్చినట్లు పేర్కొన్నారు.

## ఎంబి స్నాక్స్ మాల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి



**కావలి:విజ్ఞాన్ దినపత్రిక న్యూస్** కావలి మద్దూర్ పాడు లో నూతనంగా ప్రారంభించిన ఎం.బి స్నాక్స్ మాల్ ని వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వ్యాపారం అభివృద్ధి చెందాలని మనసారా కోరుకుంటున్నాను అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోసాల గోపాల్ రెడ్డి, అనంత రాజు బాలకృష్ణం రాజు , ఆట్లూరు సతీష్ రెడ్డి, గోపి కృష్ణంరాజు, వైఎస్ఆర్సిపి నాయకులు తదిరులు పాల్గొన్నారు

## క్రమశిక్షణతో ముందుకు సాగితేనే విజయం సాధ్యమవుతుంది

- కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి
- ఘనంగా విక్రమ సింహపురి యూనివర్సిటీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

**కావలి:విజ్ఞాన్ దినపత్రిక న్యూస్** విద్యార్థి దశ ముగిసిన తర్వాత జీవితంలో నిజమైన పోరాటం ప్రారంభమవుతుందని, సమస్యలను ఎదుర్కొంటూ క్రమశిక్షణతో ముందుకు సాగితేనే విజయం సాధ్యమవుతుందని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి లోని విక్రమ సింహపురి యూనివర్సిటి కళాశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం కళాశాల ఆవరణలో అత్యంత ఘనంగా, ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.హెచ్. శ్రీనివాస్ రావు అధ్యక్షత వహించగా, వి.యస్.యు వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా, కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి విశిష్ట అతిదిగా, రిజిస్ట్రార్ ఇంచార్జి డాక్టర్ కె. సునీత, గౌరవ అతిధిగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ అఫ్ జూవాలజి డాక్టర్ వి. శైలజ వైస్ ప్రెసిడెంట్ గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాలను గుర్తుంచుకుని వారి ఆశలను నెరవేర్చాలని సూచించారు. జీవితంలో అపజయాలు సహజమని, వాటిని ఎదుర్కొని మళ్లీ ప్రయత్నిస్తే విజయం తప్పక దక్కుతుందని చెప్పారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలతో కృషి చేసి, కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరన్నారు. అలాగే జీవితంలో ప్రొఫెషనల్, ఫ్యామిలీ, సోషల్, ఆధ్యాత్మిక లక్ష్యాలను సమతుల్యం చేయాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, సరైన ఆలోచన విధానం ఉంటే ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగగలరని తెలిపారు. భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకుని సమాజానికి సేవ చేయాలని విద్యార్థులకు ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు కళాశాల వార్షిక నివేదికను చదువుతూ, గత విద్యా సంవత్సరంలో విద్యార్థులు, అధ్యాపకులు సాధించిన అకడమిక్, రీసెర్చ్, క్రీడా మరియు ఇతర రంగాల విజయాలను వివరించారు. ఈ సందర్భంగా



ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి మా కళాశాల కట్టుబడి ఉందన్నారు. జ్ఞానంతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగి ఉండటం ముఖ్యమన్నారు.కళాశాల అభివృద్ధికి సహకరించిన యాజమాన్యం, అధ్యాపకులకు ధన్యవాదాలని పేర్కొన్నారు. వైస్ ప్రెసిడెంట్ వి. శైలజ కళాశాల విశిష్టతను వివరించారు. డాక్టర్ ఎం.సుశీల తయారు చేయించిన కళాశాల పత్రిక ని ఈ కార్యక్రమం లో భాగంగా ఆవిష్కరించారు. వైస్ ఛాన్స్ లర్ అల్లం శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థులు తమ కళాశాల చదువు పూర్తి అయ్యేలోపు తమ సక్సెస్ కి బాటలు వేసుకోవాలని తమ భవిష్యత్తుని ముందుగా నిర్ణయించుకోవాలని తెలియజేసారు. డాక్టర్ కె. సునీత మాట్లాడుతూ విద్యార్థులు ప్రాజెక్ట్ లో భాగంగా సామాజిక అవసరాలు, ప్రభుత్వ పథకాలు వంటి వాటి మీద కూడా దృష్టి పెడితే బాగుటుందని, ఈ కళాశాల వేడుకలు ఇంకా ముందు కూడా వేడుకగా జరగాలని చెప్పారు. క్రీడా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధాన అతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏ సి ఎస్ ఆర్కాలనీలో విస్తృతంగా కార్డన్ సెర్చ్



**ఆత్మకూరు మార్చి 25 విజ్ఞాన్ దినపత్రిక న్యూస్** ఆత్మకూరు పట్టణంలోని ఏ సి ఎస్ ఆర్ కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాలతో ఆత్మకూరు డీఎస్పీ కే. వేణుగోపాల్ సూచనలతో సీఐ గంగాధర్ ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో విస్తృత తనిఖీలు.. ఈ కార్యక్రమంలో ఇద్దరు సీఐలు 7 మంది ఎస్ఐలు 50 మంది పోలీసులు పాల్గొన్నారు.. ప్రతి ఇంటిని పరిశీలించి ఇక్కడ నివసించి వారి వివరాలు తెలుసుకుంటూ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు సీఐ గంగాధర్ పలు సూచనలు చేశారు. గంజాయి వాడకంపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పర్యవేక్షణ చేయాలంటూ స్థానికులకు సూచించారు. ఈ తనిఖీ లో సరైన పత్రాలు లేని 31 స్కూటర్లను నాలుగు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు..

## ప్రమాదాలకి కేంద్రంగా నూతన హైవే



**కందుకూరు (విజ్ఞాన్ రిపోర్టర్)** కందుకూరు పరిధిలోని.. కొండ ముడుసు పాలెం బైపాస్ కూడలి వద్ద... బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారం మేరకు.. సింగరాయకొండ వైపు నుంచి వెళ్తున్న ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తి.. ఎదురుగా వస్తున్న పెట్రోలియం మినీ లారీ ట్యాంకర్ ను ఢీకొట్టగా.. ఆ వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. అంబులెన్స్ లో హాస్పటల్ కు తరలించారు.. పూర్తి వివరాలు తెలియాలి..

Printed by : KomalaguntaNageswararao, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Bulidings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Owned by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Printed at : Deepakroshan Graphics, Digital & Multicolour Printers, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Buildings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published at : D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Editor : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.